# శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
# ప్రాచ్య పరిశోధన సంస్థ & తెలుగు అధ్యయన శాఖ, తిరుపతి
## మరియు తెలుగు సంపద, బెంగళూరు

## సంయుక్త ఆధ్వర్యంలో

# "మూడవ అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు-2025"
## ( i TELUGU - 2025 )

**తేదీలు : 27, 28 ఫిబ్రవరి, 2025**

**వేదిక : శ్రీనివాస ఆడిటోరియం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం.**

అధ్యక్షులు

**ఆచార్య సిహెచ్. అప్పారావు**

ఉపకులపతి (ఇన్‌ఛార్జ్)

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

కార్యదర్శి

**ఆచార్య ఎం. భూపతి నాయుడు**

కులసచివులు

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

సంచాలకులు

**ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ**

అధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ,

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

నిర్వహణ కార్యదర్శి

**ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లు**

సంచాలకులు, ప్రాచ్య పరిశోధన సంస్థ,

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

సమన్వయం

**డా. మూర్తి రేమిళ్ళ**

సలహాదారు, తెలుగు సంపద,

బెంగళూరు

## సదస్సు ఉద్దేశం :

కాలంతోపాటు భాష మారుతుంది. 'మారే స్వభావం కలిగిందే సజీవ భాష' అని భాషావేత్తలు నిర్ధారించారు. రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష సముచిత వికాసం పొందుతూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 21వ శతాబ్దం ముంగిట నిలుచుంది. అయితే , ఇప్పుడు తెలుగు భాషకు సరికొత్త సవాళ్లు ఎదురయ్యాయి. ఒకవైపు కృత్రిమ మేధ మనల్ని అలుముకుంటూ ఉంది. మరోవైపు తెలుగు మాధ్యమంలో బోధన ప్రశ్నార్థకంగా మారింది . విద్యార్థులకు తెలుగు పఠనంపై నిరాసక్తత పెరగడం, తెలుగు భాషపై పట్టు ఉన్న పెద్దతరం వారికి వయసు పైన పడడం వంటి కొన్ని పరిణామాలు మనల్ని కలవర పరుస్తున్నాయి . ఇప్పుడు నాలుగు వీధుల కూడలిలో, దిక్కుతోచని స్థితిలో తెలుగు భాష నిలబడింది.

ఈ నేపథ్యంలో అనుభవం కలిగిన తెలుగు భాషాభిమానులతో , మేధావులతో ఒక సదస్సు జరపాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భావించింది . అందులో భాగంగా అరుదైన ప్రాచీన తాళపత్రాలను కలిగిన ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ; వ్యావహారిక భాషలో పరిశోధనలకు నాంది పలికి, వందలాది పరిశోధనలకు మార్గ దర్శకత్వం వహించిన ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలకు విశ్వవిద్యాలయం దిశానిర్దేశం చేసింది.

"తెలుగు సంపద", బెంగళూరు వారు గత రెండేళ్లుగా ఫిబ్రవరి చివరివారంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం (విశాఖపట్నం), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (రాజమహేంద్రవరం) ఆధ్వర్యంలో తెలుగు భాషోత్సవాలు జరిపి అనుభవం గడించారు. ఈ సందర్భంగా వారు తమ అనుభవాన్ని అందించడమే గాక, ఈ కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నారు. ఫలితంగా 2025 సంవత్సరం, ఫిబ్రవరి 27-28 తేదీలలో అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో జరగబోతున్నాయి.

## శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో పేరెన్నిక గలది శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం. శ్రీ వేంకటేశ్వరుని దివ్య పాదాల చెంత కొలువైన ఈ విశ్వవిద్యాలయానికి ఎన్నో విశిష్టతలు ఉన్న విషయం జగద్విదితమే!

## తెలుగు అధ్యయన శాఖ

ఈ విశ్వవిద్యాలయంలో ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు గారితో 1959లో తెలుగు శాఖ ప్రారంభించబడింది. ప్రసిద్ధ ఆచార్యులు పింగళి లక్ష్మీకాంతం, భూపతి లక్ష్మీనారాయణ, జి.ఎన్.రెడ్డి, జాస్తి సూర్యనారాయణ, జి. నాగయ్య, భద్రిరాజు, కోరాడ వంటి ఎందరో ఉద్దండులు ఈ శాఖలో పనిచేసి శాఖ అభివృద్ధికి కృషిచేశారు. అనేక రంగాలలో విస్తృత పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు చేసిన ఘనత ఈ శాఖకు ఉంది. ఎందరో కవులను, రచయితలను, విమర్శకులను, అందించిన చరిత్ర తెలుగు శాఖది. నేటి వరకు 520కి పైగా పరిశోధనలను పూర్తి చేసుకున్న విశిష్టత ఈ శాఖకు ఉంది. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సమావేశాలను, సాహిత్య భాషా కార్యశాలలను నిర్వహించి, ఆధునిక భాషా విజ్ఞానంలోని మెళుకువలను అందించిన ఘన చరిత్ర ఈ శాఖది.

## ప్రాచ్య పరిశోధన సంస్థ

ప్రాచ్య పరిశోధన సంస్థను 1939లో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రారంభించారు. 1956లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఈ సంస్థ అంతర్భాగమైంది. ఇందులో వేటూరి ప్రభాకర శాస్త్రి, మానవల్లి రామకృష్ణ కవి, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ వంటి ఉద్దండులు పనిచేశారు.

అన్నమయ్య సంకీర్తనల పరిష్కరణ ఇక్కడే జరిగింది. ఈ సంస్థ 100కు పైగా గ్రంథాలను, 66 జర్నల్స్‌ను ప్రచురించింది. 120 మందికి పైగా పరిశోధనలు చేసి పిహెచ్.డి. డిగ్రీలు పొందారు. ఐ.ఎస్.ఓ. 9001:2015 కలిగిన ప్రసిద్ధ సంస్థ.

## సదస్సు కోసం సూచిస్తున్న కొన్ని పరిశోధన అంశాలు :

1. జానపద విజ్ఞానం – భాషా విన్యాసాలు
2. శాసనాలు – భాషా పరిపక్వత
3. తాళపత్రాలు, కాగితపు రాతప్రతులు – భాష
4. భారత, రామాయణాలు – స్థలనామాలు, సాంకేతిక పదాలు, ఇతరాలు
5. పురాణ సాహిత్యం – భాషా ప్రత్యేకతలు
6. ఆధునిక కవిత్వం – భాషా ప్రయోగాలు
7. తెలుగు కథ – భాష
8. తెలుగు నవలలు – భాష
9. సంప్రదాయ, ఆధునిక నాటక సాహిత్యం – భాష
10. తెలుగు మాధ్యమాలు, వ్యాపార ప్రకటనలు – భాష
11. భాషోద్యమాలు – ప్రతిఫలనాలు
12. తెలుగు మాండలికాలు – ప్రాంతీయతలు
13. అధికార భాషగా తెలుగు ఆచరణ – సాధ్యాసాధ్యాలు
14. ప్రామాణిక భాష – తీరుతెన్నులు
15. బోధనా, పరిశోధనా రంగాలు – తెలుగు భాష
16. శాస్త్ర సాంకేతిక రంగాలు – తెలుగు పదాల పరికల్పన
17. తెలుగు భాష – వివిధ సంస్థల కృషి
18. తెలుగు భాషాభివృద్ధి – ఆధునిక సాంకేతిక సాధనాలు
19. కృత్రిమ మేధ – తెలుగు భాష వినియోగం, సవాళ్లు
20. విదేశాల్లో తెలుగు భాష – స్థితిగతులు
21. తెలుగు భాషపై జరుగుతున్న పరిశోధనలు – పరామర్శ
22. ఎలక్ట్రానిక్ మీడియా – తెలుగు భాష
23. ఫేస్ బుక్ – తెలుగు భాష
24. మొబైల్, రీల్స్, సంక్షిప్త సినిమా – తెలుగు భాష
25. 21వ శతాబ్దంలో మారుతున్న తెలుగు – పదాల అర్థాలు, పరమార్థాలు
26. తెలుగు భాషా పరిరక్షణ ఉద్యమం – కార్యాచరణ

## పత్రసమర్పకులకు కొన్ని మార్గదర్శకాలు :

1. పరిశోధనా పత్ర శీర్షికను, పరిశోధన వ్యాసంలోని ప్రధాన ప్రతిపాదనలను ఒక పుటలో 10-01-2025లోపు మెయిల్ చేయాలి. సంబంధిత గూగుల్ ఫారం లింక్ అందుబాటులో ఉంటుంది.
2. పరిశోధన వ్యాసాలను 7 పుటలకు మించకుండా, **గూగుల్ తెలుగు వర్డ్ ఫైలులో** టైపు చేసి, తప్పులు లేకుండా పంపాలి. svuoridirector@gmail.com లేదా teluguhodsvu@gmail.com మెయిల్ ద్వారా అప్‌లోడ్ చేయాలి.

3. పూర్తి పరిశోధనా పత్రాన్ని 31-01-2025 లోపు మెయిల్ చేయాలి.

4. అనుకరణలు, కాపీ చేసిన పత్రాలు తిరస్కరించబడుతాయి.

5. పత్రాలు నిపుణుల కమిటీ చేత నిర్ధారణ జరిగిన తర్వాతనే యుజిసి కేర్ లిస్ట్ జర్నల్లో ప్రచురితమౌతాయి.

6. ఎంపికైన పత్రాల ముద్రణకు ఎలాంటి ప్రత్యేక రుసుము చెల్లించనవసరం లేదు.

7. సదస్సులో పాల్గొని, పత్ర సమర్పణ చేయబోయే అధ్యాపకులు 1000/- రూపాయలు; పరిశోధకులు, ఇతరులు 500/- రూపాయలు చెల్లించ వలసి ఉంటుంది. రిజిస్ట్రేషన్‌కు చివరి తేది - ఫిబ్రవరి 15, 2025.

8. సెమినార్‌కు ముందుగానే కార్యక్రమావళిని రూపొందించుకోవలసి ఉంటుంది. కనుక, పత్ర సమర్పకులందరూ కనీసం పది రోజులు ముందుగా, అనగా 15-02-2025 తేదీ లోపు సంబంధిత రుసుం చెల్లించి, పత్ర శీర్షికను తెలియచేస్తూ, తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా మనవి. సదస్సు జరిగే రోజున, నేరుగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకుందామనుకునే వారికి అవకాశం ఉండక పోవచ్చు.

9. ప్రతిపత్రంపైనా చర్చ ఉంటుంది.

10. సదస్సులో పాల్గొని, నిర్దేశించిన సమయంలో ప్రత్యక్షంగా పత్ర సమర్పణ చేసిన వారికి మాత్రమే ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుంది.

**గమనిక:** పైన సూచించిన అంశాలే కాక, భాషకు సంబంధించి మరేదైనా కొత్త అంశం గురించి రాయదలిస్తే; ముందుగా నిర్వాహకుల అనుమతి పొందవలసి ఉంటుంది.

**మనవి :** సదస్సు విషయమై పరిశోధకులకు చేస్తున్న విన్నపం ఏమిటంటే - సెమినార్ అంటే పాత పుస్తకాలలో వ్యాసాలను తిప్పి రాయడం వంటి ధోరణులను ఈ సదస్సు అంగీకరించదు. తెలుగు భాషా ప్రాచుర్యం తగ్గిపోతోందని, భాష ఉంటుందో ఉండదో అనే విమర్శలు మాత్రమే కాక అనుమానాలు భయాలు తొలగించేలా తెలుగు భాష పదికాలాలు నిలబడి ఉండేలా చేయవల్సిన ఉద్యమం, దానికి కావలసిన కార్యాచరణ దిశగా సమర్పించే పత్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. అలాగే తెలుగు భాషా పరిరక్షణకు, పరివ్యాప్తికి, పరిశోధనకు ఆధునిక శాస్త్రసాంకేతికాల వినియోగం గురించి చేసే పత్ర సమర్పణలు కూడా విశేషంగా ప్రోత్సహించ బడతాయి. ప్రతి పరిశోధనా పత్రం ద్వారా కొత్తదనాన్ని, కొత్త తరాన్ని తయారు చేయాలన్నది మా ఉద్దేశం. మా సంకల్పాన్ని అర్థం చేసుకొని పరిశోధన వ్యాసాలను రాయగలరు. అనుకరణ పత్రాలు తిరస్కరించబడతాయి. పరిశోధకులందరూ మంచి ప్రామాణిక పత్రాలను సమర్పించి, సదస్సును జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

రిజిస్ట్రేషన్ కొరకు

ఈ జాతీయ సదస్సుకు హాజరయ్యే వారు
ఈ లింక్ (https://forms.gle/q6dw3BcdEouG5Gdu9)
ఉపయోగించి గూగుల్ ఫామ్ ద్వారా మీ వివరాలు
నమోదు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని
తెలియజేస్తున్నాము.

రుసుము కొరకు

సదస్సు వివరాలకు కింది ఫోన్ నంబర్లను మరియు వెబ్‌సైట్‌ను సంప్రదించండి.

**9491420180, 9490164963 | www.svuniversity.edu.in / www.itelugu.in**